MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 10-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# గ్రామాల్లో గంజాయి..!!



- బానిసౌతున్న యువతరం..
- నామమాత్రపు తనిఖీలు..బార్డర్ దాటుతున్న సరుకు..?
- గతం..పునరావృతం అవుతుందా?

**గ్రామాల్లో గంజాయి వ్యాప్తి రోజు రోజుకు పెరుగుతూ ఆందోళన కలిగిస్తోంది. కొందరు దుండగులు గ్రామాలను కేంద్రంగా చేసుకుని గంజాయి సాగు, విక్రయాలు జరుపుతుండటంతో యువత మత్తు బారిన పడుతోంది. దీనివల్ల కుటుంబాలు, గ్రామీణ సమాజం తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి గంజాయి సాగు, రవాణాపై కట్టడి చేయాల్సిన అవసరం ఏర్పడింది.**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** గంజాయి విక్రయాలకు మహాదేవపూర్ మండలం కేరాఫ్ గా మారింది. రెండు రాష్ట్రాల సరిహద్దులకు దగ్గరగా ఉన్న మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తీసుకొచ్చి విక్రయాలు సాగిస్తున్నారు. సరిహద్దు ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి వినియోగం జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపు దృష్టి సారించకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. గంజాయి విక్రయం, వినియోగంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదు. మండల కేంద్రంతో పాటు పల్లెల్లో చాపకింద నీరులా విక్రయాలు జరుగుతున్నాయి. తెలిసీతెలియని వయసులో దీనికి బానిసలుగా మారుతున్న విద్యార్థులు.. ఘర్షణలు, ఇతర నేరాలకు పాల్పడుతూ భవితను అంధకారం చేసుకుంటున్నారు. ద్విచక్ర వాహనాల డిక్కీలో గంజాయి పొట్లాలు ఉంచి సాయంత్రం, చీకటి పడ్డాక సరిహద్దు దాటి గుట్టుగా విద్యార్థుల చేతుల్లో పెడుతున్నట్లు సమాచారం. గతంలో మహాదేవపూర్ పోలీస్ సిబ్బంది గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఫలితం లేకుండా పోయింది. దీనిపైన సంబంధిత అధికారులు దర్యాప్తు జరిపి గంజాయి విక్రయాలను మరియు వినియోగాన్ని అరికట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 9, క్రైమ్ మిర్రర్:** ఎస్సీ,ఎస్టీ, బి.సి, మైనారిటీ రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతపై ప్రత్యేక అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 691 ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో విధులు కేటాయించిన స్పెషల్ ఆఫీసర్స్ ప్రతిరోజూ సంబంధిత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం వంట జరుగుతోందో లేదో పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలలు విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రతిరోజు అందించాలన్నారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో వంట సరుకులు, కూరగాయలు, నాణ్యతతో ఉండాలని,వంటగదులు పరిశుభ్రంగా ఉంచడం, తాగునీరు, సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## దేవరకొండను మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం..

- త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత...
- అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అద్భుత పాలన అందించాలి....
- దేవరకొండ పట్టణ ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలి....
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు...

2లో



# అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివి: నార్సింగిలో మహిళా దినోత్సవ వేడుకలు




**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్) :** సమాజ సేవలో అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని యునైటెడ్ వే (యునైటెడ్ వే) సంస్థ ప్రతినిధి అతిథి మేడం కొనియాడారు. సోమవారం శేర్లింగంపల్లి జోన్, నార్సింగి సర్కిల్ నార్సింగి లక్ష్మమ్మ గుడి సమీపంలోని అయ్యప్ప భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ అంగన్‌వాడీ టీచర్ల మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథి మాట్లాడుతూ.. మహిళా సాధికరత, నాయకత్వ లక్షణాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తనలో ఉన్న శక్తిని గుర్తించి స్ఫూర్తిదాయకంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తున్న అంగన్‌వాడీ టీచర్లను యునైటెడ్ వే సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్జీవో ప్రతినిధులు అస్మా, అమర్నాథ్, బిందు, స్వాతి, నేహాతో పాటు పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవరకొండను మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం....

దేవరకొండ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమీషనర్ పూర్ణ చందర్ తో కలిసి పాల్గొన్న దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీలకు అతీతంగా దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. దేవరకొండ ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అండర్ డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు, మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, దజాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, నేను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే మరిన్ని నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కనీషనర్ పూర్ణ చందర్,మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుం, మున్సిపల్ ఏ ఈ రాజు,కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..





# వాలంటరీ టీచర్లకు జీతం అందిస్తున్న మాజీ కౌన్సిలర్ కొండకల్లా రామకృష్ణ రెడ్డి

**గండిపేట్ క్రైమ్ మిర్రర్:** సైబరాబాద్ (సీఎంసీ) నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని నెక్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వాలంటరీ టీచర్లు సేవలం దిస్తున్నారు. ఈ వాలంటరీ టీచర్లకు ప్రతినెల జీతం అందే విధంగా మణికొండ మాజీ కౌన్సిలర్ కొండకల్లా రామకృష్ణ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన స్వంత ఖర్చులతో జీతాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో వాలంటరీ టీచర్లు సేవలు అందిస్తున్నారని, వారి సేవలకు ప్రోత్సాహంగా తాను స్వంత ఖర్చులతో జీతం అందిస్తున్నట్లు కొండకల్లా రామకృష్ణ రెడ్డి తెలిపారు. విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# నిమ్మల రామకృష్ణ గౌడ్ అద్వర్యంలో హాఫీజ్ పేట్ లో ఇఫ్తార్ విందు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** పవిత్ర రంజాన్ మాసం ను పురస్కరించుకొని ఆదివారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హాఫీజ్ పెట్ డివిజన్ యూత్ కాలనీలో సుమారుగా 1500 మంది పైగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సాయిబాబా, కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు అల్లాపూర్ కార్పొరేటర్ ఎండి గౌసియా , మాజీ కార్పొరేటర్ రంగారావు , మాజీ కార్పొరేటర్ బొబ్బా నవత రెడ్డి సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు , పెద్ద భాస్కరరావు , మల్లారెడ్డి , రవి యాదవ్ ,అనిల్ ఆనంద్, శేఖర్, రోజా, శ్రీనివాసరావు, శ్రీనివాస్ గౌడ్ , అల్లావుద్దీన్ , సుబ్బరాజు, శివరాజ్ , విజయ్ , శ్రీనివాస్, మల్లేష్, సయ్యద్ సాదిక్ ఇమ్రాన్ , వెంకటేష్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్ , ప్రవీణ్ , జనార్దన్ , బాబు మోహన్ మల్లేష్ , శ్రీనివాస్ , అమృత్ గౌడ్, రాము, కళ్యాణ్, మహారాజ్ రాజు, నదీమ్, మసూద్, గౌస్, సీతారాం, గోపాల్ , సతీష్ , శ్రీనివాస్, సంపత్ , గౌతమ్ , దిలీప్ జాన్సన్, అశ్వంత్ , రాజు, మజీద్ , తదితరులు పాల్గొన్నారు..ముఖ్యంగా జమీర్, సాబీర్ లు ఈ భారీ ఇఫ్తార్ విందుని సాఫల్యం చేశారు.



# మేడారంలో నలంద డిగ్రీ విద్యార్థులు

**చౌటుప్పల్, మార్చి09(క్రైమ్ మిర్రర్):** రాజుల అధిక శిస్తుకు వ్యతిరేకంగా, తిరుగుబాటు చేసి, గిరిజనుల ఆత్మాభిమానాన్ని చాటుతూ పోరులోనే నేలకొరిగిన వీరవనితలు మేడారం సమ్మక్క ,సారలమ్మల గద్దెలను నేడు నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు మేడారం ఎడ్యుకేషనల్ టూర్ కార్యక్రమం ద్వారా సందర్శించారు. 12 వందల సం,, రాల అడవి బిడ్డల త్యాగాల చరిత్రను, వాళ్ళ అమరత్వపు జాడను నేటి తరం విద్యార్థులకు తెలియజేయాలనే ఉదేశ్యంతో ఈ ఎడ్యుకేషనల్ టూర్ నిర్వహించామని కళాశాల యాజమాన్యం పేర్కొంది. మేడారం చరిత్రను తెలియజేసే ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాసనాలను, సమ్మక్క, సరలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల చరిత్రను, విద్యార్థులు ఆసక్తిదాయకంగా తెలుసుకున్నారు. చికలగుట్ట చరిత్రను, మేడారం అడవిని గూర్చి ప్రత్యక్షంగా సందర్శించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అట్లాగే కాకతీయులు తవ్వించిన లక్నవరం చెరువును సందర్శించి, దాని ప్రాధాన్యతను తెలుసుకుని, నీటిపారుదలకు కాకతీయుల ఇచ్చిన ప్రాముఖ్యతను, వారి గొలుసుకట్టు చెరువుల నిర్మాణాన్ని



తెలుసుకొని ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. అట్లాగే కాకతీయులు నిర్మించిన ఐనవోలు మల్లన్న దేవాలయాన్ని సందర్శించారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన చారిత్రాత్మక ప్రాంతాలను పుస్తకాలల్లో మాత్రమే చదివాము. కానీ నేడు ప్రత్యక్షంగా ఈ ఎడ్యుకేషనల్ టూర్ ద్వారా తెలుసుకున్నామని విద్యార్థులు సంతోషంతో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ చిలువేరు దుర్గయ్య, డైరెక్టర్ కట్టెల లింగస్వామి అధ్యాపకులు కడగంచి రాములు, నాగలక్ష్మి, మహేష్, సువర్ణ, శ్రీదేవి, బాలరాజు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని భువనగిరిలో మహాధర్నా



- గాంధీ విగ్రహాలు కాదు విద్యార్థుల స్కాలర్షిప్పు ఇవ్వాలి
- రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50 వేల కోట్లు నిధులు కేటాయించాలి
- పల్లగొర్ల మోదీ రాందేవ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వేల మంది విద్యార్థులతో భువనగిరిలో మహా ధర్నా,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణన్న,బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, గుండెబోయిన శంకర్, వేముల అనిల్, సాయి,ఆధ్వర్యంలో భువనగిరి బాయ్స్ గవర్నమెంట్ కాలేజ్ నుంచి బయటకు వచ్చి రోడ్డుపై మహా ధర్నా రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 9000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది.ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి,వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికి డబ్బులు ఉంటాయి ప్రభుత్వం దగ్గర మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయిగాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా,ప్రభుత్వం స్కాలర్షిప్పు ఇవ్వక పరీక్షల సమయంలో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తాం సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు.రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50 వేల కోట్లు కేటాయించాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలుఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు రానున్న బడ్జెట్లో విద్యార్థులకు 50 వేల కోట్లు నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎం పి ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత బట్టు రామచంద్రయ్య,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగుండెబోయిన శంకర్,బీసీ విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్,ఉడతల సాయి,ఎడ్ల మహాలింగం, దీపక్,ఉదయ్, ఆర్యన్,మానస, ఉదయ్ శ్రీ,రమాదేవి, వినూత్న,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలోని పహిల్వాన్ పూర్ మెయిన్ రోడ్డు నుండి పెద్దబావి వరకు రెడ్లరేపాక గ్రామం మర్లపహాడ్ లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా సి సి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక గ్రామ సర్పంచ్ దేశపోయిన బాలస్వామి యాదవ్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వార్డు మెంబర్ కందులశివ,జువ్వగాని మధు,మొహమ్మద్ జాని బద్దం నరసింహ పొన్నం సాయి గౌడ్ గూడూరు కిషన్ రెడ్డి కారోబార్ కందుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...



**సంస్థాన్ నారాయణపూర, మార్చి09(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల గుజ్జ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థులు కలెక్టర్ గా ఎర్ర పూజితగా డిఈఒగా ఎర్ర రోహిత్ కుమార్ ఎంఈఓగా బొల్లెం కార్తీక్ చైర్మన్ గా ఎర్ర శ్రేయాన్ని ప్రధానోపాధ్యాయులు గా వస్కుల శ్యామ్ దీక్షిత్ భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయ రాములు మాట్లాడుతూ విద్యార్థులు అందరు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లి తండ్రులకు, సమాజానికి సేవ చేయాలని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర పారిజాత, ప్రధానోపాధ్యాయులు బోయ రాములు, ఉపాధ్యాయురాలు బి.మంజుల బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏర్పుల సావిత్రిమ్మ ఎర్ర రమణ, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

- రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలో వార్డు సభ్యుల కోసం ఏర్పాటు చేసిన తొలి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది.ఈ శిక్షణా కార్యక్రమం ఐదు రోజుల పాటు కొనసాగి 2026 మార్చి 13 వరకు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి జగన్నాధరావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలందర్ రెడ్డి మండల పంచాయత్ అధికారి వై ప్రేమలత హాజరయ్యారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ కె రాధాకుమార్ జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. సమియుద్దీన్ పాల్గొన్నారు. శిక్షకులుగా వి సైదిరెడ్డి,మహమ్మద్ అబ్దుల్ ఖదీర్,షేక్ హుస్సేన్ వి నరేందర్ శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు,ఇతర సిబ్బందిపాల్గొన్నారు.వార్డు సభ్యులకు గ్రామ అభివృద్ధి, పంచాయతీ పరిపాలన,ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.




## 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

### లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,మరియు కమ్మగూడెంలోని బాలికల గురుకుల పాఠశాల,కొంపల్లి, పలివెల, కిష్టాపురం,మునుగోడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లలోని విద్యార్థులకు 450 ఎగ్జామ్ ప్యాడ్స్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు అధ్యక్షులు ఎం జే ఎఫ్ లయన్ నారబోయిన రవి స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మార్చి 14 నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా అందజేయడం జరిగిందన్నారు. మండల విద్యాధికారి టి. మల్లేశం, కొంపల్లి సర్పంచ్ జిడిమడ్ల నిర్మల నర్సింహ,పలివెల మాజీ సర్పంచ్ గజ్జెల బాలరాజు మరియు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. 1వ వైస్ ప్రెసిడెంట్ లయన్ మిర్యాల వెంకటేశ్వర్లు, 2వ వైస్ ప్రెసిడెంట్ లయన్ అనంత స్వామి గౌడ్, ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, సభ్యులు లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, లయన్ మిర్యాల మణికంఠ, లయన్ పాల్వాయి చెన్నరెడ్డి, లయన్ యడవల్లి సురేష్ కుమార్, లయన్ అరుణ్ కుమార్, లయన్ పల్లెర్ల శ్రీకాంత్, లయన్ బండారు మల్లేశం, లయన్ హరి ప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళు లర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

**చౌటుప్పల్.మార్చి 9. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల తాజా మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తండ్రి తాడూరి బుచ్చిరెడ్డి ఆదివారం మృతి చెందారు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఉదయం వారి నివాసానికి వెళ్లి తాడూరి బుచ్చిరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో పాటు తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచలశ్రీనివాస్ ,మాజీ ఉపా సర్పంచ్ ఏనుగు మాధవ రెడ్డి ,దండుగుల వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్ చీమ్ముల వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ముప్పా జంగారెడ్డి , తదితరులు పాల్గొని తాడూరి బుచ్చిరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు .



# గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

### సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

**చౌటుప్పల్,మార్చి 09, క్రైమ్ మిర్రర్:** వంట గ్యాస్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని, గ్యాస్ ధరలతో సామాన్యుడిపై గుది బండ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. సోమవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ... ఉజ్వల వంటి సంక్షేమ పథకాల విజయం అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడా విడిచిపెట్టకుండా గృహ అవసరాల గ్యాస్ వినియోగదారులపై 60 రూపాయలు గ్యాస్ సిలిండర్ ధర పెంపు క్రూరమైనదని విమర్శించారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరపై పెంచిన 115 రూపాయల పెంపు కూడా చివరికి వినియోగదారులపై పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్య అవసర ధరల పెరుగుదల క్షీణిస్తున్న వాస్తవ ఆదాయాలతో కుంగి పోతున్న మధ్యతరగతి, శ్రామిక, ప్రజలపై ఈ గ్యాస్ ధరలు పెంపు మరింత భారాన్ని మోపుతాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను ఆదాని, అంబానీ, లాంటి కార్పోరేట్లకు, ధారాధత్వం చేస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర ప్రభుత్వం విధానాలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. గ్యాస్ సిలిండర్లపై పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని వదులుకోవడానికి ప్రభుత్వం నిరాకరించడం వారి ప్రజా వ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని విమర్శించారు. పచ్చిమాసియా యుద్ధ వివాదం ఈ గ్యాస్ ధరల పెంపునకు కారణమని మోడీ ప్రభుత్వం సమర్ధించుకోవడం దాన్ని స్వయంకృత అపరాధాన్ని కప్పిపుచ్చుకోవడానికి క్రూరమైన ప్రయత్నం తప్ప మరొకటి కాదని అన్నారు. నిజానికి ఇది ట్రంప్ ప్రభుత్వ యుద్ధోన్మాద విధానాల ముందు మోడీ ప్రభుత్వం లొంగిపోవడం దేశ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికా ఆధిపత్య ప్రయోజనాలకు సేవ చేయడానికి మోడీ ప్రభుత్వ సంసిద్ధతను ప్రతిబింబిస్తుందని




విమర్శించారు. ఈ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. ఈ ఇంధన ఆధారిత ద్రవయోల్బణం రెండు వైపులా పదను గల కత్తిలాంటిదని విమర్శించారు. ఇది ఇంట్లో వండిన ఆహార పదార్థాల ధరను పెంచుతూ ఇప్పటికే తగ్గిపోతున్న వాస్తవ ఆదాయాలతో కృంగిపోతున్న మధ్యతరగతి, శ్రామిక, ప్రజలకు అవసరమైన వస్తువుల ధరలను పెంచుతుందని అన్నారు. ఈ పెంపును సామాన్యుడిపై ప్రత్యక్ష దాడిగా సిపిఎం పార్టీ ఖండిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ ధరలను తగ్గించాలని, పశ్చిమాసియా, సంఘర్షణను తన సొంత అపరాధాన్ని కప్పిపుచ్చుడానికి ఉపయోగించడం మానేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధర పెంపు చర్యను ప్రతీకటించడానికి ఆర్థిక, సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వం దౌత్యపరమైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఉంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారు రామేశ్వరి,నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య,తూర్పునూరు మల్లేశం,ఎండి రేష్మ ,భావండ్లపల్లి స్వామి,కందగట్ల ఆనంద్, చికూరు ఈ దయ ,గుణమోని ఐలయ్య, మోగదాల రాములు, పెంటయ్య పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళు లర్పించిన ఉజ్జిని యాదగిరిరావు



**చౌటుప్పల్.మార్చి 9. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల తాజా మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తండ్రి తాడూరి బుచ్చిరెడ్డి ఆదివారం మృతి చెందారు. సోమవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బురాజ్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్‌లు ఉదయం వారి నివాసానికి వెళ్లి తాడూరి బుచ్చిరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరితోపాటు సిపిఐ నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, దేశిడి నరేందర్ రెడ్డి, వెల్గ రాజశేఖర్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, పిసాటి శ్రీధర్ రెడ్డి, దాసరి మనోహర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని తాడూరి బుచ్చిరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు.

## ప్రొఫెసర్ పదోన్నతులకు సన్మానం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ఖమ్మం నుంచి ఇటీవల కళాశాల విద్య లో శాఖాపరంగా అసోసియేట్ ప్రొఫెసర్లనుంచి, ప్రొఫెసర్లు గా పదోన్నతి సాధించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లాను, డా.గరటయ్యగుప్తా బాటనీవిభాగం, డా.జె.అనురాధ తెలుగు,డా.సర్వేశ్వరరావు కామర్స్ విభాగాల వారిని స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కళాశాల విద్యలో వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.బి.శ్రీనివాస్ కార్యనిర్వాహక, సభ్యులు ఎస్.రాంబాబు, దొడ్డాసుజాత, వివిధ విభాగాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములో ఉన్నటువంటి మీసేవ , ఆధార్ నమోదు కేంద్రాలు కొన్ని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి అని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య మండల కమిటీ ఆధ్వర్యములో తహశీల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు..జిల్లా నాయకులు కట్ట లింగస్వామి, ,నాయకులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):**కడ్తాల గ్రామపంచాయతీ సిబ్బంది హనుమా నాయక్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి నాయకులతో కలిసి కడ్తాల్ గ్రామంలో హనుమా నాయక్ మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మాజీ సర్పంచ్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామని, సమాజ శ్రేయస్సే తమ ధ్యేయమని, నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ బీచ్యా నాయక్,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు గణేష్ గౌడ్ నాయకులు గురిగళ్ల రామచంద్రయ్య, మంగలపల్లి నర్సింహ్మా, రాములు నాయక్, అశోక్ ముదిరాజ్, కేశని మహేష్, కోట్యా నాయక్, దేవలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన




**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీలో బాల్య వివాహాలు జరుగుకుండా చూసుకుంటామని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ తెలిపారు..బాల్య వివాహాలు చేయడం ద్వారా కలిగే ఆరోగ్య సమస్యల గురించి ప్రాజెక్ట్ ఆఫీసర్ లావణ్య వివరించారు..ఏసిడిపిఓ, వెంకటమ్మ, అశ్విత సంస్థ కోఆర్డినేటర్ శోభారాణి,టీమ్ మెంబర్ ధనమ్మ, పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కల్పన, అంగన్వాడి టీచర్లు , ఆశా వర్కర్లు మహిళలు పాల్గొన్నారు..

## నూతన వధూవరులకు 10,016 అందజేసిన

- సర్పంచ్ కాటం వెంకటేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ సర్పంచిగా కాటం వెంకటేశం ను గ్రామంలో సర్పంచ్ గా గెలవగానే పెళ్లయిన నూతి శ్రీను కుమార్తె జ్ఞానేశ్వరి ఆడపిల్లకు 10016. రూపాయలు ఇస్తానని దేవస్థాన చైర్మన్ ఓర్సు రాజకుమార్ మాట మేరకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు 11వ వార్డు సభ్యులు కురు యాదయ్య, ఏర్పుల నరసింహ ,గంటి నరేష్, నూతి వెంకటేశం ,కంట పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బోడెపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సదస్సు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం మంచికంటి హాల్ నందు బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యన్ గోవిందరావు అధ్యక్షుతన జరిగిన సభలో ప్రధాన వక్తగా విచ్చేసిన బోడేపూడి విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు కుట్టు మిషన్ మహిళలు పోరాటం చేసి సాధించుకున్న హక్కుల రోజని దీనికి నాయకత్వం వహించిన క్లారా జెట్కిన్ లాంటి మహోన్నత మహిళా యోధురాలిని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం మనకందరికీ ఉండాలని..నేడు మహిళలకు వచ్చిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వంల పై పోరాటాలు చేయాల్సిన అవశ్యకత మన ముందు ఉన్నదని. నేడు జరుగుతున్న యుద్ధం వలన జరుగుతున్న నష్టాలు మహిళలపై పడే ఆర్థిక భారాల గురించి వివరించారులి.బోడేపూడి విజ్ఞాన కేంద్రం ట్రస్టిలి జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ద్వారా ఉచిత మెడికల్ క్యాంప్, ఉచిత కుట్టు మిషన్ కేంద్రం, కంప్యూటర్ శిక్షణా కేంద్రం మరియు హాస్టల్ నడుపుతున్నారని అదేవిధంగా మహిళలకు అనేక అవగాహన కార్యక్రమాలు మరియు ఆటలు పాటలతో ఉత్తేజపూరిత కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు భాగాన ఉంటుందని



తెలియచేశారు..ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి దయానంద్, పి ప్రమీల, రూప, పి ఝాన్సికుమారి, జీ శ్రీదేవి, టి వెంకటరావు, వాసిరెడ్డి వీరభద్రం, ఎస్ నాగేశ్వరరావు, టి శివనారాయణ, నెల్లూరి వీరబాబు, ఎస్ కె అఫ్జల్, జాన్, అనూష, శ్రీలత, వెంకట లక్ష్మి, భూలక్ష్మి, కోటేశ్వరీ, లాలమ్మ మరియు కుట్టు మిషన్ మహిళలు పాల్గొన్నారు.. అనంతరం విజ్ఞాన కేంద్రంలో పనిచేస్తున్న శ్రామిక మహిళలకు మరియు కుట్టు మిషన్, కంప్యూటర్ నేర్పే నిర్వాహకులు ప్రమీల, రూపలకు చిరు సన్మానం చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి విషెస్ తెలియచేయడం జరిగింది..

# విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- ఎల్ఐసి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ...
- విద్యార్థులు సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలి...
- ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి
- మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మార్చి 09, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జీవిత బీమా సంస్థ ఇన్సూరెన్స్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు నిత్యం ధరించే దుస్తుల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి ఈ గురువారావు, ఎల్ఐసి చౌటుప్పల్ శాఖ ఏబీఎం సత్యనారాయణ,భాస్కర్ రావు,అరుణ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే సరైన విద్యా బోధన ఉంటుందని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఎంతోమంది గొప్ప గొప్ప ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కూడన విద్యను స్వీకరించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం



పుర చైర్మన్ మోగుదాల పావని మాట్లాడుతూ.. దాతృత్వం లేనివారు పేద వాళ్ళు అవుతారని, కోట్లు సంపాదించిన సహాయం చేసే గుణం ఉండాలని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పాఠశాలలో అసౌకర్యాలు లేకుండా చూస్తానని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని గొప్ప ఉన్నత స్థానానికి చేరుకొని దేశ సేవ చేయాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఏబీఎం సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణ శివకుమార్, కార్యక్రమ సమన్వయకర్త కూరెళ్ళ సత్యనారాయణ,భాస్కర్, నరసయ్య, రాంబాబు నాగమణి జానకి, హేమలత, మాధవరెడ్డి, భాగ్యశ్రీ, శ్రవణ్ కుమార్,జనార్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన ఆదర్శ్ రెడ్డి దంపతులు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 09:** పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి గారు, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు సోమవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో విజయం సాధించినట్లు ఆదర్శ్ రెడ్డి వివరించారు. ఈ విజయంపై కేసీఆర్ ఆదర్శ్ రెడ్డిని అభినందించారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం మరియు భవిష్యత్ కార్యక్రమాలపై కేసీఆర్‌తో విస్తృతంగా చర్చించారు. పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు.



# శ్రీ బాలాజీ రామకృష్ణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

**చౌటుప్పల్, మార్చి 09, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ వైస్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ఈనెల 15వ తేదీన జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవం ప్రాంగణాన్ని దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా బాలాజీ రామకృష్ణ దేవాలయం కమిటీ చె ఈ నెల 15వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపా కటాక్షములకు పాత్రులు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను దేవాలయ కమిటీ నిర్వహిస్తుందని అన్నారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, దేవాలయ కమిటీ సభ్యులు ఉన్నారు..

# పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు




**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న చిన్న కొడప్గల్ పాఠశాలలో 48 మంది విద్యార్థులకు మరియు గోద్మేగాం పాఠశాలలో 20 మంది విద్యార్థులకు సోమవారం పరీక్ష అట్టలను లయన్స్ క్లబ్ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బాలు,కోశాధికారి మారుతి రెడ్డి, రీజియన్ కో ఆర్డినేటర్ మర్గల వేణు, డిసిలు కిషన్, లక్ష్మీనారాయణ,అశోక్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎలుకబవివాడ అంగన్వాడీ కేంద్రము లో శ్రీమంతా లు మరియు పోషకాహార పంపిణీ కార్యక్రమం..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** 13వార్డు ఎలుకబవివాడ అంగన్వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాల అమృతం మరియు ఎగ్స్ టి హెచ్ ఆర్ పంపిణీ చేయడము జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ యొక్క సేవలు ,లబ్ధిదారుల ఆన్లైన్ (ఎన్.హెచ్ టి.ఎస్.) యాప్ మరియు పోషణ ట్రాకర్ యాప్ వివరములు కౌన్సిలర్ గారికి వివరించనైనది మరియు గర్భిణీ స్త్రీలకు శ్రీమంత లు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తల్లులకు పిల్లల యొక్క బరువులు ఎత్తులు తీసి వారికి అవగాహన కలిగించినది ఈ కార్యక్రమంలో సిరికొండ వరలక్ష్మీ శ్రీనివాస్ సిడిపిఓ మమత సిరికొండ నరేందర్ చిత్రం జలందర్ అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి,కల్పన తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.



# వెస్టీజ్ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం - కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

- మార్కెట్ లో అసాధారణ ధరలతో దూసుకు వెళ్తున్న వెస్టీజ్
- తక్కువ ధరలకే వస్తువులు లభ్యం
- వెస్టీజ్ ఉత్పత్తులు వాడితే ప్రపంచం స్థాయి ఆరోగ్యం
- వెస్టీజ్ నూతన బ్రాంచి కార్యలయం ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ, (క్రైమ్ మిర్రర్):** వెస్టీజ్ మార్కెటింగ్ కంపెనీ ఉత్పత్తి చేసే వస్తువులు వాడితే దీర్ఘకాలంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. సోమవారం "హైదరాబాద్ టూ విజయవాడ" హైవే పై వున్న కోదాడ జంక్షన్ వద్ద వెస్టీజ్ కంపెనీ నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, కోదాడ మునిసిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్వరి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా నూతన బ్రాంచ్ ప్రొపెటర్ ఆదెపు మల్లికార్జున్ ఆయన సతీమణి కృష్ణవేణి తో కలిసి ఎమ్మెల్యే, డిఎస్పీ లకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడారు... వెస్టీజ్లో ప్రతి ప్రొడక్ట్ సర్టిఫైడ్(ఐఎస్ఓ ) గుర్తింపుతో లభిస్తుందన్నారు. వెస్టీజ్లో ఆయిల్, ఇంకా వివిధ రకాల ఉత్పత్తులు లభిస్తాయన్నారు. వీటిని వాడడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రస్తుతం యాంత్రీకరణ ప్రపంచంలో మార్కెట్లోకి ఒక కొత్త ప్రొడక్ట్ విడుదలయితే వెంటనే దాని పోలిన విధంగా మరోకటి డుప్లికేట్ విడుదల అవుతుందన్నారు. ఏది వాడాలో ఏది వాడకూడదో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే వెస్టీజ్ కంపెనీలో నైతే ప్యూరిఫైడ్, వందశాతం సర్టిఫైడ్ చేసిన ఉత్పత్తులు లభిస్తూ ప్రజలకు సంజీవనిగా పని చేస్తున్నాయన్నారు. తెలంగాణ వెస్టీజ్ కంపెనీ మంచి రేటింగ్తో దూసుకెళ్తూ ప్రజల నమ్మకానికి అనుగుణంగా ఉత్పత్తులను అందజేస్తుందన్నారు. కావున ప్రజలు అన్నింటికంటే ఆరోగ్యం ప్రధానం కావున వెస్టీజ్ ఉత్పత్తులను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఆమె వెంట అదికారులు, సెక్రటేరియట్ సీనియర్ రిపోర్టర్ పెరబోయిన గోపి, వెస్టీజ్ కంపెనీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.


# మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ చే కౌన్సిలర్లకు సన్మానం

**చౌటుప్పల్,మార్చి 9, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణంలో మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ పాకా చిరంజీవి యాదవ్, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ గౌడ్, 18వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ లను మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్న కౌన్సిలర్ల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ అధ్యక్షులు వెల్తూరి జంగయ్య, ఉపాధ్యక్షులు ఉష్కాగుల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేస్తున్న ప్రజాప్రతినిధులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, జటంగి రాజు, రవి, పన్నాల సుల్తాన్, దాసరి మురళి, తోర్పునూరి సాయికుమార్ గౌడ్, చింతకింది గణేష్ గౌడ్, బాలగోని మణికుమార్ గౌడ్, పొట్ట ప్రవీణ్ గౌడ్, సిద్దగోని ఉపేందర్ గౌడ్, బండి వెంకటరెడ్డి, కాసర్ల సత్య వర్ధన్ రెడ్డి, దబ్బేటి ఉదయ్ గౌడ్, పంతంగి అఖిల్ గౌడ్, పోటు రవి, మోగుదాల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మద్దుల మండలంలో పశువులకు ఉచిత గాలి కుంటు టీకాలు..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :(క్రైమ్ మిర్రర్ ):** మద్దుల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఆవులు, గేదెలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు నివారణ (ఎఫ్ఎండీ) టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి. శంకర్ యాదవ్ తెలిపారు. ఈ టీకాల కార్యక్రమం మార్చి 10, 2026 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు మండలంలోని గ్రామాల్లో నిర్వహించబడుతుందని చెప్పారు. మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు రైతులకు ఈ విషయాన్ని తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



| Sl No | Date of vaccination | Team-1 | Team-2 | Team-3 |
|---|---|---|---|---|
| 14 | 28-3-2026 | Kat Ram thanda | Katram thamda | Andugula |
| 15 | 30-3-2026 | Korra thanda | Korra Thamda | Antham peta |
| 16 | 31-3-2026 | Jairam thanda | Balu thanda | Kubya thanda |
| 17 | 01-04-2026 | Pakeera thanda | pakeera thanda | Palle thanda |
| 18 | 02-04-2026 | Narsai pally | Narsai pally | Jarpula thanda |
| 19 | 03-04-2026 | Nallacheruvu | Nallacheruvu | Manne thanda |
| 20 | 04-04-2026 | Brahmana pally | Brahmana pally | Palgu thanda |
| 21 | 06-04-2026 | Anneboina pally | Anneboina pally | Sandarlagadda thanda |
| 22 | 07-04-2026 | Arka pally | Arka pally | Dilwarkhan pally |
| 23 | 08-04-2026 | Ashi Reddy pally | Ashi Reddy pally | Left-over |
| 24 | 09-04-2026 | Sudda pally | sudda pally | Left-over |

Veterinary Assistant Surgeon
Primary Veterinary Center, Madgul

# చందానగర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** చందానగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎస్ హెచ్ ఓ విజయ్ శంకర ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగినులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎస్ఐ సంధ్య గొట్టిపర్తి, మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి, నరసమ్మ, స్వప్న, నవనీత, పుష్పలీల, పెంటమ్మ, అరుణ, చైతన్య, జయమ్మ, తులసి, యాదమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఆంజనేయులు, ఖ్వాజా మొయినుద్దీన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మాడ్గుల పాఠశాలను సందర్శించిన ఎన్ఆర్ఐ శాస్త్రవేత్త డా. సూదిని రవీందర్ రెడ్డి..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ శాస్త్రవేత్త డా. సూదిని రవీందర్ రెడ్డి మాడ్గుల జడ్పిహెచ్ఎస్ పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను సందర్శించారు. గతంలో మాడ్గుల జడ్పిహెచ్ఎస్ పాఠశాల, కస్తూర్బా పాఠశాల ,జూనియర్ కళాశాలకు కలిపి సుమారు 16 కంప్యూటర్లను బహుకరించడంతో పాటు కంప్యూటర్ విద్య బోధన కోసం ఒక ప్రైవేట్ టీచర్‌కు గౌరవ వేతనం అందిస్తూ గ్రామ విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులోకి తీసుకోచ్చారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలవుతున్న కంప్యూటర్ విద్యా విధానాన్ని పరిశీలించారు. అలాగే సూదిని పద్మ రెడ్డి కృషితో ప్రభుత్వ నిధులతో పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. తనతో పాటు పీజీ చదివిన కేంద్రీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ యాదగిరి, ఖైరతాబాద్ డిగ్రీ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ విరూపాక్ష రవీందర్ రెడ్డిలను కూడా పాఠశాలకు తీసుకువచ్చి విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. అనంతరం కంప్యూటర్ ట్యూటర్‌కు నెలకు 12 వేయిల గౌరవ వేతనం అందజేస్తూ, పాఠశాలకు అందించిన కంప్యూటర్లతో పాటు విద్యాభివృద్ధికి చేసిన సేవలకుగాను డా. సూదిని రవీందర్ రెడ్డి, వ్యక్తిత్వ వికాస



నిపుణుడు విరూపాక్ష రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ యాదగిరిలను ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల కళావేదికలో సీలింగ్ ఫ్యాన్‌లను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి, పూర్వ విద్యార్థులు మసన విష్ణు, పోలిశెట్టి సురేష్, ఈరమల్ల రవి, వరికుప్పల సురేష్, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి, కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఉపాధ్యాయులు దేవయ్య, జక్విమ్ రెడ్డి, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా సత్కారం**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శేర్లింగంపల్లి ప్రాజెక్ట్, మైలర్ దేవ్ పల్లి సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజకు విశిష్ట గౌరవం లభించింది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐఏఎస్ చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రం మరియు షీల్డ్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీలత కూడా పాల్గొని పద్మజను అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఐసీడీఎస్ శాఖ ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మైలర్ దేవ్ పల్లి సెక్టార్ పరిధిలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న పద్మజ తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేస్తున్నారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పురస్కార గ్రహీత పద్మజ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తనకు లభించిన



ఈ గౌరవం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. ఈ సత్కారం తనకు మరింత ప్రేరణనిచ్చిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో మరింత శ్రద్ధగా పనిచేస్తానని పేర్కొన్నారు. తన పనిని గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ నారాయణ రెడ్డి, డీడబ్ల్యూట శ్రీలత ఇతర ఉన్నతాధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ మహిళా ఫ్లెక్సీలను చించిన అధికారులు..

**మియాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన....**

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మహిళా దినోత్సవం రోజున మహిళలను అవమానపరిచేలా అధికారుల తీరుందంటూ సోమవారం మియాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మహిళా నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టారు. మహిళా దినోత్సవం రోజున శుభాకాంక్షలు తెలుపుతూ వేసుకున్న ఫ్లెక్సీలను తొలగించడం ఏంటంటూ ప్రశ్నించారు. ఒక మహిళా అధికారి మహిళ దినోత్సవాన ఫ్లెక్సీలు తొలగించేలా ఇచ్చిన ఆదేశాల వెనుక ఉన్నది ఎవరంటూ ప్రశ్నించారు.మిగతా పార్టీల ఫ్లెక్సీలను అలాగే ఉంచి కేవలం బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం కక్ష సాధింపు చర్యలేనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తమ విధులు తాము నిర్వర్తించాలని, కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నియోజక వర్గంలో అనేక సమస్యలున్నాయని, వాటిపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లెక్సీలా తొలగింపు పై మియాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న తమను పోలీసులు బలవంతంగా వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేయడమేంటి? ప్రజలకు నిరసనలు తెలిపే హక్కులు కూడా లేవా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలు అలాగే ఉంచుతారు, బీఆర్ఎస్ పార్టీవీ తొలగింపు పై అధికారులు సమాధానం చెప్పే వరకు నిరసన విరంపజేసేది లేదంటున్నారు. పోలీసులు అందరిని సమంగా చూడాలని, కాంగ్రెస్ కోసమే పని చేయొద్దని, అధికారం ఎవరి సొంతం కాదు, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం అంటూ హెచ్చరించారు. నిరసనలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, నాయకులు పారునంది శ్రీకాంత్, రోజా దేవి, నరేందర్ యాదవ్, కార్తీక్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏ.సీ.బీ కి చిక్కిన ఖాకీలు

**ఎల్బీనగర్ క్రైమ్ బ్రాంచ్ ఎస్.ఐ లు బాబు నాయక్,ప్రమోద్**

**ఎల్బీనగర్ మార్చ్ 9,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఇద్దరు ఎస్.ఐ.లు ఏ.సీ.బీ.కి పట్టుబడ్డ సంఘటన ఎల్బీనగర్ లో చోటుచేసుకుంది,వివరాలలోకి వెళితే ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఓ నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు ఇద్దరు ఎస్.ఐ లు బాబునాయక్, ప్రమోద్ ఫిర్యాదుదారుడి నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో లంచం తీసుకుంటున్న ఎస్.ఐ లను ఏ.సీ.బీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల పక్షం

**జర్నలిస్టుల సంక్షేమమే మా సంఘ లక్ష్యం**

**త్వరలో రాష్ట్ర మహాసభలు : రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదే అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. సోమవారం హైదరాబాద్ లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్, పలువురు జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరికి మామిడి సోమయ్య సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫెడరేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని స్పష్టం చేశారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాల్లో పర్యటించి సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని జిల్లాల మహాసభలు త్వరితగతిన పూర్తి చేసి త్వరలో రాష్ట్ర మహాసభ భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి టీఎస్‌యుటీఎఫ్ నిరసన

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (టీఎస్‌యుటీఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేజీబీవీ, యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లాలోని కేజీబీవీ మరియు మండల వనరుల కేంద్రాల వద్ద సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే. గోపాల్ నాయక్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య మూడు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. మొదటి దశలో భాగంగా పాఠశాల స్థాయిలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతూ కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ స్థిరమైన వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా పని చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఎస్‌ఓలను ప్రిన్సిపాళ్లుగా, పీజీ సీఆర్టీలను జూనియర్ లెక్చరర్లుగా, సీఆర్టీ / పీఈటీలను పాఠశాల సహాయ ఉపాధ్యాయులుగా పరిగణించి కనీస మూల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు అందించి ఆరోగ్య భద్రత కల్పించాలని, కేర్ టేకర్లను నియమించి



రాత్రి కాపలా విధుల నుండి విముక్తి కల్పించాలని కోరారు. గత సంవత్సరం జరిగిన 29 రోజుల సమ్మె కాలపు వేతనాలను వెంటనే చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో మార్చి 16న జిల్లా కేంద్రాల్లో నిరసనలు నిర్వహిస్తామని, అప్పటికీ పరిష్కారం కాని పక్షంలో మార్చి 20న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. దశల వారీ పోరాట కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, రాజేంద్రనగర్ మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నాయకులు సీతయ్య, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, సీఆర్‌పీ జిల్లా అధ్యక్షులు రమేష్, ఎంఐఎస్ సమన్వయకర్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మహాధర్నా



- గాంధీ విగ్రహాలు కాదు విద్యార్థుల స్కాలర్షిప్పు ఇవ్వాలి...
- రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50వేల కోట్లు నిధులు కేటాయించాలి...
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్

**భువనగిరి జిల్లా, మార్చి 09, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వేల మంది విద్యార్థులతో కలిసి భువనగిరిలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు సోమవారం మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, గుండెబోయిన శంకర్, వేముల అనిల్, సాయి ఆధ్వర్యంలో భువనగిరి బాలుర ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి వచ్చి రోడ్డుపై మహా ధర్నా రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 9000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికి డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవా అని ప్రశ్నించారు. ప్రభుత్వం స్కాలర్షిప్పు ఇవ్వక పరీక్షల సమయంలో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారన్నారు. కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తాం,సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50 వేల కోట్లు కేటాయించాలని, ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలన్నారు. అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలని,మెస్ చార్జీలు పెంచాలన్నారు. 100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హాస్టలకు సొంత భవనాలులేవని,అద్దె కొంపలకు పై పెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలిని, పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్,ఉడతల సాయి, ఎడ్ల మహాలింగం, దీపక్,ఉదయ్, ఆర్యన్,మానస, ఉదయ్ శ్రీ, రమాదేవి, వినూత్న, జయశ్రీ లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి

- 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' లక్ష్యాలను చేరుకోవాలి
- శంషాబాద్‌లో పర్యటించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా శంషాబాద్‌లోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానను కలెక్టర్ సందర్శించారు. బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణను స్వయంగా పరిశీలించిన ఆయన, వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు క్షేత్రస్థాయిలో ఈ ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రోజూ సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని, అవసరమైన చోట మరమ్మతులు, పెయింటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అధికారులు తమ పరిధిలోని అంశాలపై స్పష్టమైన ప్రణాళికతో వ్యవహరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ లలితా దేవి మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓం ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సంఘ సేవకులు, వ్యాపార వేత్త రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ 70 వ జన్మదిన వేడుకలు చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ లోని వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఓం ప్రకాష్ గౌడ్ ను శాలువతో సత్కరించి వారి చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, రాజేష్ గౌడ్, మహేందర్ ముదిరాజ్,రాజు, జనార్దన్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.